ప్రకాశం జిల్లా తేది:17.07.2024

**ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్ గారు**

**గంజాయి, డ్రగ్స్ నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి... మహిళలు మరియు చిన్న పిల్లలు భద్రతను పెంచడం ప్రధాన ధ్యేయం: జిల్లా ఎస్పీ గారు**

ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్ గారు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ గారిని ASP (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్ )ఎస్ వి. శ్రీధర్ రావు, AR అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, అన్ని సబ్ డివిజనల్ డిఎస్పీలు, సీఐలు, ఆర్ఐ లు, ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం మరియు డీజీపీ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం జిల్లాతో మంచి అనుబంధం ఉందని, ఒంగోలులో ప్రొబేషనరీ డిఎస్పీగా, విజయనగరం జిల్లా ఎస్పీగా మరియు ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ఎస్పీగా పనిచేశామన్నారు. జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణ, నేరాల నియంత్రణ విషయంలో ఎటువంటి రాజీ పడేదిలేదని, రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా భావిస్తున్న గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అదే విధంగా గంజాయి అరికట్టుటకు తల్లిదండ్రులు, కాలేజీ యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలు, చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా శాంతి భద్రతలకు మరియు ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తామని, సిబ్బంది సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు.

అందరి సహకారంతో జిల్లాను నేర రహితంగా నిలిపేందుకు, పోలీసులు సేవాభావంతో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.జిల్లా ప్రజలు,నాయకులు,పాత్రికేయులు మరియు ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ గారు కోరారు.






A R DAMODHAR